Regd. No. H 18.　　ఏడిప్రతి 30 పైసలు　　శుక్రవారం 17-3-72

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 44　　సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి　　సంచిక 11

'నిర్మల'
డీలక్సు వక్కపొడి
పెండ్లిండ్లకు
ప్రత్యేకము
ట్రంకురోడ్డు - నెల్లూరు.
టెలిఫోన్: 795, 796.

గూడూరులో
విలేఖరి కావాలి
గూడూరులో "జమీన్‌రైతుకు"
విలేఖరి కావాలి.
వివరాలకు
సంపాదకుడు జ. రై.

# నాయకుడు పి. వి. యే!

## మంత్రిత్వానికి నెల్లూరువాళ్లు అరడజను మందైనా అర్హులు చూస్తున్నారా?



మా ప్రత్యేక విలేఖరి

కాంగ్రెస్‌పార్టీ నాయకుడు, అంటే ముఖ్యమంత్రి - శ్రీ పి. వి. నరసింహారావు గారేననేది ఖాయమైపోయింది. పార్లమెంటరీ బోర్డు పరిశీలకుడుగా వచ్చిన శ్రీ మనూభాయ్‌షాను కలుసుకున్న కాంగ్రెస్ శాసనసభ్యులందరూ నరసింహారావుగారికి అనుకూలంగానే చెప్పారట. నరసింహారావు నాయకత్వానికి వ్యతిరేకంగా ఢిల్లీకి రాయబారం పోయిన అంజయ్యగారు కూడా ఆఖరుకు అనుకూలంగానే చెప్పాడని తెలిసింది. అంటే ఇక పోటీ అనేది వుండదు. పి. వి. శుక్రవారంరోజు ఏకగ్రీవంగా జరిగిపోతుంది.

పరిశీలకులు భావించినట్లు, శ్రీ అంజయ్య వగైరాలు ఆగమంతా మంత్రిత్వాల బేరానికి వుద్దేశించిందేకావచ్చు. ఆదీగాక, కాంగ్రెస్‌కు 220 స్థానాలు వస్తాయని, ఆ తెలంగాణా నాయకులు వూహించివుండరు. స్వతంత్రులు ఎక్కువగా ఎన్నికైతే, అదంతా నరసింహారావుగారి అసమర్థతక్రింద చిత్రించి, నాయకుడు మారనిదే స్థిరత్వం వుండదని హైకమాండుకు నచ్చచెప్పడానికి వాదబలం వుండేది. ఫలితాల తర్వాత ఆ అవకాశం లేకుండా పోయింది. వారు చూపిన ఇతర ఆక్షేపణలు అందరికీవుండేవే; అవి పరిగణనకురావు. అందువల్ల అంజయ్యవర్గంవారు చల్లగా సర్దుకున్నారు.

హైకమాండుకూడా ప్రతి రాష్ట్రంలో పాత ముఖ్యమంత్రులనే కొనసాగిస్తున్నది. అటువంటప్పుడు ఆంధ్రలో మాత్రం ఎందుకు మారుస్తారు? అంజయ్య వర్గం సర్దుబాటుకు ఇదికూడా ఒక కారణంగా వుండవచ్చు.

నాయకత్వం మారాలనే ఆందోళన వెనుక బ్రహ్మానందరెడ్డిగారి అదృశ్యహస్తం కూడా వున్నదనేది అందరికీ తెలిసిందే. ఫలితాల ప్రకటనకుముందు బ్రహ్మానందరెడ్డిగారు వివిధజిల్లాలలోని తన అనుయాయులనే వారందరికీ ఫోన్‌చేశారని, తమ మద్దతుదార్లెవరో ఆ వివరాలతో హైదరాబాదుకు రావలసిందిగా కోరారని తెలుస్తున్నది. ఈ విధంగా నెల్లూరు జిల్లాలోని ఒక మాజీ శాసనసభ్యుడికి కూడా పిలుపు వచ్చినట్లు తెలిసింది. కాని ఎన్నిక ఫలితాలు వీరి పథకాన్ని తారుమారు చేసినట్లుంది.

—తరువ 7 వ పేజీలో

నెల్లూరులో అధునాతనమైన వసతిగృహం

# పూర్ణ లాడ్జిలో

శుచులతో, షడ్రుచులతో కూడిన

# భోజనశాఖ ప్రారంభం

అన్ని అత్యాధునిక సౌకర్యాలతో, ఏర్‌కండిషన్డ్ రూములతో, అన్నిటికిమించి పూర్ణావారి విధేయతతోకూడిన సేవాధిక్యతతో ఫిబ్రవరి 19 తేది ప్రారంభమైన పూర్ణలాడ్జిలో—

24-3-72, పరీధావి చైత్ర శుద్ధ దశమి శుక్రవారంనాడు
భోజనశాఖకూడా ప్రారంభిస్తున్నామని
తెలియజేయుటకు మిక్కిలి సంతోషిస్తున్నాము.

ఏర్‌కండిషన్డ్ డైనింగుహాలు మా ప్రత్యేకతలలో ఒకటి

